

అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
08 పేజీలు | మంగళవారం 21 నవంబర్ 2023 | www.navatelangana.com

పోలింగ్ తీరు నిశితంగా పరిశీలించాలి

- మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



7లో...

కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా
- భవన నిర్మాణ కార్మికులతో ఆత్మీయ సమ్మేళనం
- పలుచోట్ల ప్రచారం



3లో...

కామారెడ్డిలో తటస్థం

- ప్రధాన పార్టీల అభ్యర్థులపై తీవ్ర వ్యతిరేకత
- మార్పును కోరుతున్న నియోజకవర్గ ప్రజలు

నవతెలంగాణ-కామారెడ్డి

బీఆర్ఎస్ నుంచి కేసీఆర్, కాంగ్రెస్ నుంచి రేవంత్‌రెడ్డి బరిలో నిలవడంతో రాష్ట్రంలో అందరి చూపు కామారెడ్డి నియోజకవర్గంపై ఉంది. కానీ ఇక్కడి ప్రజలు మాత్రం ప్రధాన పార్టీల అభ్యర్థులపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. కేసీఆర్, రేవంత్‌రెడ్డితో పాటు బీజేపీ అభ్యర్థిపై పలువురు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వచ్చిందే అవకాశంగా తమ ఓటుతో తమ నిరసనను వ్యక్తం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. 8లో...



పెంటాఖుర్దులో డిష్యూం డిష్యూం

బీఆర్ఎస్, కాంగ్రెస్ బాహాబాహి

నవతెలంగాణ-బోధన్


బోధన్ మండలం పెంటాఖుర్దు క్యాంప్ గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కార్యకర్తలు ఘర్షణకు దిగిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం రామాలయం సమీపంలోని కూడలి ప్రాంతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇరు పార్టీల కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేస్తూ ఎదురుపడడంతో కార్యకర్తలు, నాయకులు దుర్భాషలకు దిగారు. ఇరు పార్టీ వారిని ముఖ్య నాయకులు శాంతింపజేయడంతో ఉద్రిక్తత సద్దుమణిగింది. అలాగే సాయరెడ్డి అనే బీఆర్ఎస్ నాయకుడిపై దాడి చేశారని పేర్కొంటూ సోమవారం బీఆర్ఎస్ మండల నాయకులు సాయిపటేల్ ఆధ్వర్యంలో బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలివచ్చారు. ఈ ఘటనపై ఎస్ఐ నాగనాథ్ ను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.


ఘర్షణ పడుతున్న నాయకులు

ఓటర్ మహాశయ.. ఒక్కరోజుకు కదలిరా

8లో...

- ఓటర్ల తుది జాబితా విడుదల



చిమ్మ చీకట్లో..

గాంధారి బస్టాండ్..


అంధాకారంలో బస్టాండ్

నవతెలంగాణ-గాంధారి

కామారెడ్డి జిల్లాలోని రద్దీగా ఉండే బస్టాండ్‌లలో గాంధారి బస్టాండ్ ఒకటి. నిత్యం వందలాదిమంది ప్రయాణికులతో ఎప్పుడు రద్దీగా ఉండే బస్టాండ్ రాత్రయితే చిమ్మ చీకట్లో కమ్ముకుంటు న్నాయి. వచ్చిపోయే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారు లు ప్రజాప్రతినిధులు స్పందించి బస్టాండ్‌లో విద్యుత్ బల్బులు అమర్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఇంటింటా పోస్టల్ బ్యాలెట్

ఓటింగ్ బృందాల కేటాయింపు పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు హెూమ్ ఓటింగ్ బృందాలను ర్యాండమైజేషన్ ద్వారా జిల్లాలోని మూడు నియోజక వర్గాలకు కేటాయించామని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు ఛిఫంగ్ అర్థర్ వర్చ్యాయో, జగదీశ్ సమక్షంలో ర్యాండమైజేషన్ పారదర్శకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల్లో 533 మంది 80 సంవత్సరాలు పైబడ్డ వృద్దులు, దివ్యంగులు ఫారం-12 ద్వారా పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ర్యాండమైజేషన్ ద్వారా జుక్కల్‌కు 5, యెల్లారెడ్డి కి 4, కామారెడ్డి నియోజక వర్గానికి 3 బృందాల చొప్పున 12 బృందాలను కేటాయించామని కలెక్టర్ తెలిపారు ఒక్కో బృందంలో ఒక సూక్ష్మ పరిశీలకులు, ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక పోలింగ్ సిబ్బంది , ఇద్దరు పోలీసులతో పాటు ఒక విడియోగ్రాఫర్ ఓటింగ్ ప్రక్రియను చిత్రీకరిస్తారని అన్నారు. ఈ బృందాలు మంగళ, బుధవారాలలో తమకు కేటాయించిన నియోజక వర్గాలలో హెూమ్ ఓటింగ్ ప్రక్రియపూర్తి చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు రాజారామ్, రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్

నివాస గుడిసె దగ్ధం

- ఏడు లక్షల నగదు అగ్నికి ఆహుతి



నవతెలంగాణ-గాంధారి

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో నివాస గుడిసె పూర్తిగా దగ్ధమైంది. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వొద్దుల నడిపి గంగారాంకు చెందిన నివాస గుడిసె పూర్తిగా కాలి పోయింది. వొద్దులనడిపి గంగారం ఇల్లు కట్టుకుందామని కొడుకు దుబాయ్ నుంచి పంపిన డబ్బులు, మక్కలు అమ్మగా వచ్చిన డబ్బులు రూ.7 లక్షల నగదు బ్యాంకులో డ్రా చేసి ఇంట్లో పెట్టుకున్నాడు. అగ్నిప్రమాదం జరగడంతో ఏడులక్షలు నగదుతో పాటుసర్వస్వం కోల్పోయారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బీఆర్ఎస్‌లో పెద్దఎత్తున చేరికలు



నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని మల్లూరు గ్రామం లోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు వంటి కొడిగంటి సాయిలు, సర్దార్ తమా అనుచరులతో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అయినా దుర్గారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా దుర్గారెడ్డి వారికి కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలో అభివృద్దే ధ్యేయంగా పనులు చేపట్టాం కాబటి బీఆర్ఎస్‌కు రోజురోజుకూ మద్దతు పెరుగుతుందని అన్నారు. గత వారం రోజుల నుండి మండల కేంద్రంలో అన్ని గ్రామాలలో బిజెపి కాంగ్రెస్ నాయకులు అందరూ కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. ఈసారి భారీ మెజార్టీతో హనుమంత్ షిండేను గెలిపించుకుంటున్నామని తెలిపారు. ఇంకొన్ని రోజులలో కాంగ్రెస్ మరియు బిజెపి క్యాడర్ కూడా మిగలదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజ్, వైస్ ఎంపీపీ మనోహర్, విటల్ రెడ్డి, బాబు సెట్ చాకలి సాయిరం, ఫాయుం, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టులో కమీషన్ తీసుకోను..

ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

- బాండ్ పేపర్ రాసిస్తున్న : మదన్‌మోహన్

నవతెలంగాణ-లింగంపేట్(నాగిరెడ్డిపేట్)

అధికారంలోకి వచ్చిన తర్వాత కాంటాక్ట్ పనులకు ఎలాంటి కమిషన్ తీసుకుని ఆంధ్ర కాంట్రాక్టర్లకు అప్పగించబోమని, స్థానికులకే కాంట్రాక్టు పనులు ఇస్తానని ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్ రావు అన్నారు. సోమవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆత్మకూర్ జలాల్పూర్ పెద్ద ఆత్మకూర్ అధ్యాయపల్లి రామక్కపల్లి లింగుపల్లితో పాటు ఆయా గిరిజన తండాల్లో అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం సాయంత్రం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికలు వచ్చినటువంటి వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలతో అన్ని వర్గాలకు సంక్షేమం సుస్థిర పాలన అందిస్తుందన్నారు. ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఆరుగ్యారెంటీలను అమలు చేస్తానని బాండ్ రాసిస్తున్నట్టు తెలిపారు.

పలువురు సర్పంచుల చేరిక..

నాగిరెడ్డిపేట్ మండలంలోని అచయపల్లీ సర్పంచ్ శైలజ ఉప సర్పంచ్ అనంతి లింగుపల్లి సర్పంచ్ రవికుమార్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరగా.. వారికి మదన్‌మోహన్‌రావు కండువా కప్పి ఆహ్వానించారు.



పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మదన్‌మోన్

మార్పుకోసం చేరికలు

- కాంగ్రెస్ అభ్యర్థి సునీల్‌రెడ్డి

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అందుకే వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి పెద్దఎత్తున చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ అభ్యర్థి ముత్యాల సునీల్‌కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం వందమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ముత్యాల సునీల్ కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే కిసాన్ నగర్ గ్రామ అభివృద్ధి అధ్యక్షులు పొట్టవత్రి పురుషోత్తం పార్టీ కార్యాలయం వద్ద డీసీసీ డెలిగేట్ బాల్కొండ మండల పార్టీ ఉపాధ్యక్షుడు తమ్మే కపిల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్స్ పార్టీ లో చేరారు. కార్యక్రమంలో నాయకులు జక్కా రాజేశ్వర్, చాట్ల నరేష్, యూనుస్, జావిద్, కుందారం శ్రీనివాస్, అన్వర్, జక్క రాజలింగం, కిసాన్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధర్, చకా మోహన్,లక్ష్మి నారాయణ చైనినగేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు చేరిక

స్కూల్‌కు బ్యాండ్ అందజేత

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని రాంపూర్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు అక్కడే విధులు నిర్వర్తిస్తున్న నాగరాణి ఉపాధ్యాయురాలు బ్యాండ్‌ను విరాళముగా అందజేసినట్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో



ఉదయం పూట ప్రేయర్ , మార్చ్ ఫాస్ట్‌కు ఉపయోగకరముగా ఉండడానికి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న నాగరాణి ఉపాధ్యాయురాలు బ్యాండ్ ను విరాళముగా అందజేయడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల సిబ్బంది , రిసోర్స్ పర్సన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలం లోని చిన్న పోతంగల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర చిన్న సాయిలు ఆధ్వర్యంలో ఇంటింటా కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. చేతు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్ గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సంజీవులు, లక్ష్మణ్, సాయికుమార్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన పలువురు

ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని యంచ గ్రామంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా సోమవారం నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ ఆలయం నుండి శ్రీ కేదారేశ్వర ఆలయానికి ఉత్సవ విగ్రహాలను భాజా భజంత్రీలతో మంగళ హారతులతో జయ జయ నినాదాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లహరి ప్రవీణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

● అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా

నవతెలంగాణ-కంఠేశ్వర్

కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా అన్నారు. సోమవారం బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల నాందేవ్‌వాడలో భవన నిర్మాణ కార్మికులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం శ్రామికుల పక్షమని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, కార్పొరేటర్ మల్లేష్ యాదవ్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వేణు, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

పలువురు చేరిక..

బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన 500 మంది నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలో అభివృద్ధిని చూసి బి.ఆర్.ఎస్ పార్టీలో చేరుతున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, బి.ఆర్.ఎస్ నాయకులు సుజిత్‌సింగ్ ఠాకూర్, సత్యప్రకాష్, దండుశేఖర్, నవీద్ ఇక్బల్, అక్బర్ హుస్సేన్, రాజేంద్ర ప్రసాద్, సిర్ప రాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా

37, 38వ డివిజన్‌లలో ఎన్నికల ప్రచారం

బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల 37, 38వ డివిజన్‌లలో అంబేద్కర్ కాలనీ, సంజీవయ్య కాలనీ, అరుంధతి నగర్, ఆదర్శనగర్‌లలో కాలనీ ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు.

సోదరీమణులు ప్రచారం..

అలాగే బి.ఆర్.ఎస్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల గెలుపు కోసం వారి సోదరీమణులు వాణి, రాణి పృథ్వీ అపార్ట్మెంట్, అశోక టౌన్షిప్‌లో ఎన్నికల ప్రచారం సోమవారం నిర్వహించారు. కారు గుర్తుకి ఓటు వేసి గణేష్ బిగాలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జగత్‌రెడ్డి, కెప్టెన్ శ్రీనివాస్‌రెడ్డి, అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ నర్సారెడ్డి, క్రిష్ణరెడ్డి, బలుసు వెంకటేష్, విజయ్, అమర్, చామకూర విశాలినిరెడ్డి, గరిపల్లి చంద్రబాగా, బిగాల జయ, బిగాల గౌతమి, కవిత, విజేత, సౌమ్య, సంగీత తదితరులు పాల్గొన్నారు.

మహేష్ బిగాల ప్రచారం..

బి.ఆర్.ఎస్ పార్టీ ఎన్.ఆర్.ఐ గ్లోబల్ కోఆర్డినేటర్ మహేష్ బిగాల శ్రీనగర్ కాలనీ, వినాయక్‌నగర్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. కారు గుర్తుకి ఓటు వేసి గణేష్ బిగాలను గెలిపించి అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో 45వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల హేమలత శ్రీనివాస్, బి.ఆర్.ఎస్ నాయకులు సూదం రవిచందర్, మాజీ కార్పొరేటర్ పోతుల పురుషోత్తం, మాకు రవి, ఆకుల శ్రీశైలం, శివ లింగం, మార ప్రభ, పుప్పాల రవి, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ గుమస్తా సంఘం సభ్యులతో సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న మహమ్మద్ షబ్బీర్ అలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

అలాగే నిజామాబాద్ పట్టణంలోని గంజ్‌లో హమాలీ సంఘం గుమస్తా సంఘం సభ్యులతో నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ సమావేశమై ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అసంఘటిత శ్రామజీవులకు నేడు బతుకు భద్రత లేదని సామాజిక భద్రత లేదని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నగేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ అప్పగించిన ఆటో డ్రైవర్

● అభినందించిన నగర సీఐ



ఫోన్‌ను అప్పగిస్తున్న సీఐ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాలుగో పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆటోలో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి తన ఆటోలో ఫోను మర్చిపోవడంతో ఆ ఫోన్‌ను తీసుకువెళ్లి నిజాయితీగా నిజామాబాద్ నగరంలోని నాలుగవ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఆటోడ్రైవర్ అప్పగించారు. ఆ ఆటో డ్రైవర్‌ను నిజామాబాద్ నగర సీఐ నరహరి అభినందించారు.

గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచారం


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు ఎమ్మెస్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం చేపట్టారు. బిఆర్ఎస్ అభ్యర్థి మహమ్మద్ షకీల్ అమీర్‌ను ఈనెల 30న జరిగే ఈ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపొందించాలని వారు కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాయగౌడ్, నరేందర్, బాలాజీ, మహేందర్ తదితరులున్నారు.

బోర్గం గ్రామంలో..

మండలంలోని బోర్గం గ్రామంలో సర్పంచ్ వార్ల వాణి సాయిరెడ్డి, ఉప సర్పంచ్ ఫిరోజ్ ఉద్దీన్, సింగిల్‌విండో చైర్మన్ మొయినొద్దీన్, పార్ధ రాజు, ప్రవీణ్ తదితరులు ప్రచారం చేశారు.

పేపర్‌మిల్లు గ్రామంలో..

మండలంలోని పేపర్‌మిల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అవేజ్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దౌలత్ ఖాన్, నాయకులు యువత తదితరులు పాల్గొన్నారు.

షకీల్ అమీర్ గెలుపు ఖాయం


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్‌పార్టీ నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎడపల్లి ఎంపీపీ కె.శ్రీనివాస్, సర్పంచ్ బట్టు హనుమాన్లు, ఎంపీటీసీ సభ్యురాలు అరుగుల వనజ నాగరాజు, టీఆర్ఎస్ పార్టీ ఎడపల్లి మండలం సంయుక్త కార్యదర్శి మాణిక్యాల సురేష్‌గౌడ్, గంగాధర్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు హుసేన్ ఆధ్వర్యంలో గ్రామంలో ఎన్నికల ప్రచారం హోరెత్తించారు. గడపగడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులు నాయకులు నియోజకవర్గ ప్రజలకు వివరించారు.

గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ధర్పల్లి

అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీకి చెందిన రూరల్ అభ్యర్థి డా.భూపతిరెడ్డి గెలుపే లక్ష్యంగా మండలాధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తుంది. పార్టీ ప్రచార కార్యక్రమాల్లో కార్యకర్తలకు దిశానిర్దేశిస్తు గ్రామాల్లో పకడ్బందీగా ప్రచారం చేస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యం, తెలంగాణ ఇచ్చిన పార్టీ రానున్న రోజుల్లో ప్రభుత్వం ఏర్పాటు ఖాయమంటూనే, ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ప్రజలకు జరిగే అభివృద్ధిని, పార్టీ తీసుకవచ్చిన 6 గ్యారంటీలను ప్రజలకు ఇంటింటికీ తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నారు. సోమవారం మండలంలోని హొన్నాజీపేట్, వాడి, మద్దుల్‌తండా, గుడి తండా, చెరు తండా, చల్లగర్గ, గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రెండుసార్లు ఓడిపోయారని ఈసారి అసెంబ్లీకి పంపి మన ప్రాంత సమస్యలు పరిష్కరించుకుందామని వివరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలకు తిప్పలు తప్పుతాయని అన్నారు. రైతులకు ఏకరాలంలో 2 లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వంటగ్యాస్ కేవలం 5 వందలకే అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చెలిమెల నర్సయ్య, బాల్ నర్సయ్య, భగవాన్‌రెడ్డి, జాన్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, జెసిబి శ్రీనివాస్, లచ్చుల గంగాధర్, అనిల్, రాకేష్, కృష్ణ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కార్తీక సోమవారం ప్రత్యేక పూజలు

● పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి రజితారెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని ఖానాపూర్ గోదావరి నది ఒడ్డున గల శివాలయంలో కార్తీక సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి ఆశన్నగారి రజితారెడ్డి సందర్శించి అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగిరెడ్డి మోహన్, మగ్గిడి చంద్రవదన్ రావు, సుంకరి సంతోష్, నరేందర్, మేదరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



32వ వార్డులో గడపగడపకు ప్రచారం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని 32వ వార్డులో గడపగడపకూ బీసీ సెల్ అధ్యక్షులు దొండి రమణ ఆధ్వర్యంలో సోమవారం గడపగడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలకు అన్నికాల సాయం అందాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాస్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

బోర్గాం(పి)లో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని బోర్గం గ్రామంలో నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి, భూమారెడ్డి ఆధ్వర్యంలో శాస్త్రినగర్, ఎస్సీ కాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ మాట్లాడుతూ.. కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులు, చేపట్టిన సంక్షేమ పథకాలు కల్యాణలక్ష్మి, రైతుబంధు, షాదీ ముబారక్, బీసీబంధు, మైనార్టీ బంధు, అలాగే తెలంగాణ రాకముందు గ్రామ పరిస్థితి ఎలా ఉండేదో ఇప్పుడు ఎలా ఉందో ఒకసారి ఆలోచించాలని, నిరు పేదలకు అన్ని విధాలుగా ఆదుకుంటూ అలాగే దళిత సోదరులకు దళితబంధు, గ్రామాలలో చెక్‌డ్యామ్‌లు, బ్రిడ్జిలు ఎన్నో అభివృద్ధి పనులు కెసిఆర్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నాయకత్వంలో రూరల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి సందగిరి భూమారెడ్డి, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఈగ నర్సారెడ్డి, శ్రీనివాసరెడ్డి, బంటు దాస్, పండరి, శ్రీనివాస్, శేఖర్, జి.మల్లారెడ్డి, ఎర్రన్న, శాస్త్రినగర్ వినయ్, కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

మా కార్యకర్తలను ఇబ్బంది పెట్టడం తగదు

- కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ అభ్యర్థి వినయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ - మాక్లూర్

గ్రామాలలో మా నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అలా చేసే వారిని గ్రామాల్లో, ఊర్లలో తిరగనీయకుండా చేస్తానని ఆర్మూర్ కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం మండలంలోని కృష్ణ నగర్, గంగారమంద, రాంపూర్, గద్వాల్ క్యాంప్, రామస్వామి క్యాంప్, చిన్నాపూర్, మామిడి పల్లి, రామచంద్ర పల్లి గ్రామాలలో గడపగడప ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలందరూ పేదల భూములను కబ్జా చేశారని, ఇక్కడున్న ఆర్మూర్ ఎమ్మెల్యే పేదలకు డబల్ బెడ్ రూమ్ ఒక్కటి కూడా కట్టలేదని, తాను కమీషన్లకు, కబ్జాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. కొన్ని రోజుల్లో జీవన్ రెడ్డిని ఆర్మూర్ నుంచి ప్రజలు తరిమి కొడతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను చూసి బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఓడిపోతాయని భయం మొదలైందని అన్నారు. ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని అన్నారు. మండల అధ్యక్షులు రవి ప్రకాష్, బ్లాక్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ సంఘటన అధ్యక్షులు గంగాధర్ గౌడ్, జిల్లా నాయకులు దేగ పోశెట్టి, రాజేశ్వర్, అంజయ్య, వినోద్, జైల్ సింగ్, దన్యల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి పలువురి చేరిక

మండలంలోని మనిక్‌బండారు గ్రామంలోని మాజీ ఎంపిటిసి ఎనుగంటి నార్సగౌడ్ ఆయనతో పాటు 30 మంది బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి సోమవారం చేరారు. వారికి ఆర్మూర్ కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.


మాట్లాడుతున్న వినయ్‌రెడ్డి

భారీ మెజార్టీతో గెలిపించాలి

- వేముల నీరజారెడ్డి ప్రచారం

నవతెలంగాణ-ఏర్గట్ల


ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి సతీమణి

మంత్రి ప్రశాంత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన సతీమణి వేముల నీరజా రెడ్డి కోరారు. ఏర్గట్ల మండల కేంద్రంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తరపున గడపగడపకు తిరుగుతూ.. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేయబోయే సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం, ఎంపీపీ ఉపేంధర్ రెడ్డి, జడ్పిటీసీ గుల్లే రాజేశ్వర్, సర్పంచ్లు గుల్లే లావణ్య గంగాధర్, కట్కం పద్మ సాగర్, ఎంపీటీసీ జక్కని మధుసూదన్, మాజీ జడ్పీటీసీ అమిత, పీఏసీఎస్ ఛైర్మన్ బర్మ చిన్న నర్సయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తుపాకుల శ్రీనివాస్ గౌడ్, నాయకులు బద్దం ప్రభాకర్, జోగు చిన్నయ్య, జైనోద్దీన్, కొమ్ముల రత్న, అట్ల సుమ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలన అవినీతిమయం

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్

నవతెలంగాణ-భీంగల్



ప్రచారంలో మాట్లాడుతున్న ముత్యాల సునీల్‌కుమార్

రాష్ట్రంలో తొమ్మిదేళ్ల పాలనలో బాల్కొండ నియోజకవర్గంలో ఎంతో అవినీతి జరిగిందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని గోన్ గొప్పుల, సికింద్రాపూర్, బాబాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ గారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నియోజకవర్గంలో అవినీతి అరాచక పాలనను కొనసాగించి ప్రజాధనాన్ని లూటీ చేశారని అన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తాళ్లరాంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఉత్కం నర్సాగౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీ చేరికలు

మండలంలోని బెజ్జోరా, కుప్పల్, భీంగల్, బడా భీంగల్ గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

నవతెలంగాణ-రామారెడ్డి

అధికార పార్టీ గత పది సంవత్సరాల పరిపాలనపై ప్రజలు వ్యతిరేకిస్తూ, మార్పును కోరుకుంటున్నారని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని రెడ్డి పేటలో ఇంటింటి ప్రచారాన్ని స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు. కాంగ్రెస్ ఆర్ గ్యారంటీలను, గతంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ, హస్తం గుర్తుకు ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ధన్సింగ్, నాయిని నర్సింలు, కుమ్మరి శంకర్, రాజయ్య, ఇర్షాద్, బాలయ్య, ఫారుక్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రానికి చెందిన బిజెపి యువమోర్చా ప్రధాన కార్యదర్శి బైండ్ల వేణు సోమవారం బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మదన్ మోహన్‌రావు చేస్తున్న సేవలు, ఉద్యమకారుడు లక్ష్మా గౌడ్ కాంగ్రెస్‌లో చేరటంతో, ఆదర్శంగా తీసుకొని పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల లక్ష్మణ్, సొసైటీ డైరెక్టర్ లక్ష్మా గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే మార్పు సాధ్యం

నవతెలంగాణ-మోపాల్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మార్పు వస్తుందని అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ రానున్నట్లు కిసాన్ కేతు జిల్లా అధ్యక్షుడు ముప్పగంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు కులాస్పూర్ బాడ్సి తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని కచ్చితంగా మొదటి క్యాబినెట్ మీటింగ్ లోనే రుణమాఫీ సాధ్యమవుతుందని ప్రజల ఆలోచించి ఓటు వేయాలని కోరారు. 10 సంవత్సరాలు కేసీఆర్ పాలన చూసి విరక్తి చెందారని, డాక్టర్ భూపతి రెడ్డికి ఓటు వేసి భారీ విజయనందించాలని అన్నారు. మాది కుటుంబ పాలన కాదని దేశం కోసం ప్రజల కోసం ప్రాణాలర్పించిన నాయకుల పార్టీ అని పదవి కాంక్షలేని పార్టీ అని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి పదవి సైతం వదులుకున్నాడని ప్రజలకు సేవ చేయడం తప్ప పదవులపై వ్యామోహం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సాయి రెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ సూర్య రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

22న ధర్పల్లికి రేవంత్‌రెడ్డి రాక

నవతెలంగాణ-ధర్పల్లి

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 22న బుధవారం రాష్ట్ర టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రానున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రజలు భారీగా తరలివచ్చి సభ విజయవంతం చెయ్యాలని అయన కోరారు.

గౌడ కులస్తులను

అభివృద్ధి చేసిన వారినే ఆదరిస్తాం

నవతెలంగాణ-మాక్లూర్


మాట్లాడుతున్న గౌడ కులస్తులు

మండల కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయం వద్ద మండల గౌడ సంఘం సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల గౌడ సంఘం అధ్యక్షుడు పుంజు దిలీప్ గౌడ్ మాట్లాడుతూ గౌడ్స్ అందరూ ఏకతాటిపై ఉండాలని కోరారు. గ్రామాల్లో గౌడ్స్ కు ఎటువంటి ఇబ్బందులు వచ్చిన అందరూ కలిసికట్టుగా ఎదుర్కోవాలని చెప్పారు. గ్రామాల నుండి వచ్చిన సభ్యుల అభిప్రాయం తెలుసుకొని జరగబోయే పరిణామాలపై అరా తీశారు. ఈ కార్యక్రమంలో మాక్లూర్ మండల గౌడ సభ్యులు సత్యనారాయణ గౌడ్, ప్రహ్లాద్ గౌడ్, విజయ్ గౌడ్, సత్య గౌడ్, ప్రసాద్ గౌడ్, చిన్న గౌడ్, జగన్ గౌడ్, మల్ల గౌడ్, బుమేష్ గౌడ్, నవీన్ గౌడ్, వెంకటేష్ గౌడ్, గౌడ సభ్యులు పాల్గొన్నారు.

మహిళల ప్రచారం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్‌పల్లిలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తరపున పలువురు మహిళలు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి రైతుబంధు, రైతు బీమా, అన్ని రకాల పెన్షన్లు సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్టు, డబుల్ బెడ్ రూమ్ తదితర లబ్ధి పొందిన వారిని కలుస్తూ ఓట్లు వేయాలని అభ్యర్థించారు.

శాంతిభద్రతలతో పెట్టుబడులు

- ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్త

నవతెలంగాణ-కంఠేశ్వర్

బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ నగరంలో శాంతిభద్రతల సమస్య ఎప్పుడూ ఉత్పన్నం కాలేదని ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్త తెలిపారు. ఎక్కడ శాంతిభద్రతల సమస్య రాదో అక్కడికి పెట్టుబడులు వస్తాయని నిజామాబాద్ నగరానికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. నగరంలోని బోధన్ రోడ్డులోని ఎంపీరియల్ గార్డెన్‌లో సహారా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ.. 'నిజామాబాద్ నగరంలో సామాన్య ప్రజలు రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెడుతున్నారు. నిజామాబాద్ నగరం శాంతి భద్రతల సమస్యలు లేవని, శివారు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్లు, డ్రయినేజీలు, కల్వర్టులు నిర్మించి వీధి లైట్లు ఏర్పాటు చేయడంతో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందినట్టు తెలిపారు. రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా.. సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. మీరంతా మరోసారి కారు గుర్తుకి ఓటు వేసి దీవిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో రెడ్కో మాజీ చైర్మన్ ఎస్ఏ అలీం, మాజీ డిప్యూటీ మేయర్ మాజాజ్ అలీ, నవీద్ ఇక్బల్, అబ్దుల్ కుద్దుస్, మతీన్ రియల్ అసోసియేషన్ సభ్యులు ఖలీమ్, అబేద్, అబ్రార్, అలీం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిగాల గణేష్‌గుప్తా

అపార్ట్‌మెంట్‌లలో ఎమ్మెల్యే సతీమణి ప్రచారం

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల గెలుపు కోసం వారి సతీమణి లత బిగాల ఖలీల్ వాడిలోని వెంకట సాయి అపార్ట్మెంట్, కే.సి.పి నీల కంటేశ్వర అపార్ట్మెంట్‌లో ప్రచారం నిర్వహించారు.

బీడీ కార్మికులకు ద్రోహం చేస్తున్న
బీజేపీ, బీఆర్ఎస్‌ను ఓడించండి

నవతెలంగాణ-బోధన్

బీడీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా, వారిని మోసం చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ఓడించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) జిల్లా ఉపాధ్యక్షులు బి.మల్లేష్ అన్నారు. సోమవారం బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో బీడీ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో మల్లేష్ మాట్లాడుతూ బీడీ కార్మికులకు రాజీనామాలు చేసిన తర్వాత ఇచ్చేటటువంటి ఈపీఎఫ్, పెన్షన్ పెంచి ఇవ్వాలంటూ ఎన్ని ఆందోళనలు చేసినా వారి పెన్షన్ పెంచకపోనూ, కార్మికులు కష్టపడి జమ చేసుకుంటున్నా పీఎఫ్ డబ్బులు నుండి షేర్ మార్కెట్లోకి మళ్లిస్తూ వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్రోహం చేస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీ బీడీ కార్మికు లందరికీ జీవనభృతిని ఇస్తామని వాగ్దానం చేసి ఇంకా 40 శాతం మందికి పైగా బీడీ కార్మికు లకు జీవన భృతిని ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. బీడీ కార్మికులు 32 రోజులు సమ్మె చేస్తే వారికి వేతనాలను పెంచుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జీవో వచ్చినప్పటికీ దాన్ని నేటికీ అమలు చేయడం లేదని, అందుకే కార్మికులకు ద్రోహం చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ లను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం. గంగాధర్, ఎస్. మంజుల, లక్ష్మి, గంగామణి, సుజాత, వనజ బీడీ కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బి.మల్లేష్

వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలో ప్రతిభ


ప్రతిభ కనబర్చిన విద్యార్థుకి ప్రశంస

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ మండలం ఆదర్శ పాఠశాలలో బైపిసి ప్రథమ సంవత్సరం చదువుతున్న వైష్ణవి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలో నిజామాబాద్ జిల్లా నుంచి మూడోస్థానం నిలిచారని పాఠశాల ప్రిన్సిపల్ బలరాం తెలిపారు. అండర్ 19 కబడ్డీ పోటీల్లో తమ ఆదర్శ పాఠశాల నుంచి అబ్రార్, ప్రేమ్ లు చక్కటి ప్రతిభను కనబరిచినట్టు తెలిపారు. వీరి ఇరువురికి ప్రశంసాపత్రాలను అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్, సురేష్, మహమ్మద్ జైనులాబిన్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూర్ మండలం మోతే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజేందర్ మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం మోర్తాడ్‌లోని ప్రజా నిలయంలో పార్టీలో చేరిన వారికి సునీల్ కుమార్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లతోపాటు, అభయ హస్తం మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలు, మేనిఫెస్టోతో సబండ వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో మోసం

- ప్రజలు ఆలోచించి కాంగ్రెస్‌కు ఓటువేయాలి : షబ్బీర్‌అలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

'నిజామాబాద్ పట్టణంలో అభివృద్ధి చేస్తామని కేసిఆర్ ప్రభుత్వం మోసం చేసింది. నిజామాబాద్ పట్టణానికి ఒక మహిళ డిగ్రీ కాలేజీ తేలేదు. మహిళల కోసం మహిళా రిజర్వేషన్ కోసం పోరాటం చేసిన అని చెప్పే కవిత తండ్రి సీఎం అయినా మహిళా డిగ్రీ కాలేజీ ఎందుకు తేలేకపోయిందని' కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి షబ్బీర్‌అలీ ప్రశ్నించారు. నిజామాబాద్ పట్టణంలోని వినాయక నగర్, మాల పల్లిలో సోమవారం కార్నర్ మీటింగ్ నిర్వహించి మాట్లాడారు. 'ఎందరో నిరుపేదలు ఇండ్లు లేక రోడ్లపై జీవనం సాగిస్తున్నారు. కానీ కేసీఆర్ 150 గదులతో పెద్ద గడీని కట్టుకుండు. పదేళ్లు కేసీఆర్‌కు అవకాశం ఇచ్చారు. కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వండి.కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం అని తెలిపారు.

'కోనేరు' పుస్తకం ఆవిష్కరణ

నవతెలంగాణ-నిజామాబాద్

ముప్కాల్ పోలీసు స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న తొగర్ల సురేష్ రచించిన 'కోనేరు' పుస్తకం ఆదివారం రోజు జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట మున్నూరుకాపు కళ్యాణ మండపంలో ఆవిష్క రించారు. మందారం సాహిత్యం సమాఖ్య, దారం శ్రీధర్ రావ్ స్మారక ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మందారం కథల పుస్తకాల పోటీ బహుమతుల ప్రదానోత్సవాల కార్యక్రమంలో భాగంగా 'కోనేరు' పుస్తకంను డాక్టర్ అమృతలత చేతులమీదుగా ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన రచయిత, ప్రముఖ కవి పెద్దింటి అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజాన్ని మార్చే శక్తి సాహిత్యానికి వుందని అన్నారు. ప్రజల్లో చైతన్యం కల్గించేలా కవులు మంచి కథలు రాయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, కవులు, రచయితలు మొదలగునవారు పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

సంక్షేమానికి మరింత అండ..

- బీఆర్ఎస్‌లో చేరికల సందర్భంగా మంత్రి వేముల

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బీఆర్ఎస్ పార్టీలో పెద్దఎత్తున చేరికలు చోటుచేసుకుంటు న్నాయని, సంక్షేమ పాలనకు మరింత అండగా నిలిచేందుకు ఇతర పార్టీల నుంచి చేరికలు పెరుగుతున్నట్టు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్, బీజేపీల నుంచి ముఖ్య నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వేల్పూర్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న జనరంజక పాలన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి పెద్దఎత్తున చేరుతున్నారని తెలిపారు.



బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ మండలం వీరన్న గుట్ట గ్రామంలో సర్పంచ్ బైండ్ల రాజు, బీఆర్ఎస్ నాయకులు ఇబ్రహీంల ఆధ్వర్యంలో గడపగడప ప్రచారానికి శ్రీకారం చుట్టారు. రాబోవు ఎన్నికల్లో మహమ్మద్ షకీల్ ఆమీర్ ను అత్యధిక మెజార్టీతో గెలుపొందించాలని వారు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూమేష్ రాజా గౌడ్, గుంజే గంగాధర్, బాలకృష్ణ, నరసాగౌడ్, రాయనర్స్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

బాజిరెడ్డి గెలుపునకు పాదయాత్ర



పాదయాత్రలో పాల్గొన్న పెద్దసాయిరెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నిజామాబాద్ రూరల్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం మండలంలోని మునిపల్లి గ్రామానికి చెందిన కొల్పేక పెద్దసాయిరెడ్డి మునిపల్లి గ్రామం నుండి నందిపేట మండల కేంద్రంలోని పలుగుట్ట ఆలయం వరకు పాదయాత్ర చేపట్టినట్టు కొలి ప్యాక్ పెద్ద సాయిరెడ్డి తెలిపారు. గత ఎన్నికల్లో కూడా బాజిరెడ్డి గోవర్ధన్ కోసం పలుగుట్ట వరకు పాదయాత్ర చేపట్టినట్టు తెలిపారు.

కాంగ్రెస్‌లో పలు మహిళా సంఘాల సభ్యుల చేరిక

నవతెలంగాణ-మెండోరా

మండలం లోని దూదిగం గ్రామానికి చెందిన ఎస్సి మహిళా సంఘం సభ్యులు సోమ వారం 40 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానిం చారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని మహిళలకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘ సభ్యులు , కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.


కాంగ్రెస్‌లో చేరుతున్న మహిళలు

కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి భూపతిరెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని తొర్లికొండ, బ్రాహ్మణపల్లి, కోలిప్యాక్, జక్రాన్‌పల్లి, మునిపల్లి, లక్ష్మాపూర్, నారాయణపేట్, అర్గుల్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.భూపతిరెడ్డి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రచారంలో గ్రామాలకు వెళుతుంటే అడగడుగునా ప్రజలు ఘనస్వాగతం పలుకుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సుపరిపాలనకు మార్గమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అన్ని వర్గాల నుంచి మద్దతు పెరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వందరోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలు, నాలుగు వేల ఫించన్, గృహ నిర్మాణానికి ఐదులక్షలు, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, పది లక్షలతో ఆరోగ్యశ్రీ, అర్హులైన ప్రతి మహిళకు రెండున్నర వేల జీవన భృతి పథకాలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ఆర్గుల్ చిన్నారెడ్డి, రాష్ట్ర నాయకులు కట్పల్లి నగేష్‌రెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మెన్ మునిపల్లి సాయరెడ్డి, మాజీ ఎంపీపీలు కంతి అనంతరెడ్డి, అప్పల లారీ రాజన్న, మాజీ సర్పంచ్ నర్సరెడ్డి, మునిపల్లి సర్పంచ్ చిన్న సాయిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన యువకుడు.. ఆత్మహత్య..?



మృతి చెందిన కోట శ్రీనివాస్

నవతెలంగాణ-బాల్కొండ

పోలీస్‌స్టేషన్ పరిధిలోని బస్సాపూర్ గ్రామంలో గల ఎస్సారెస్పీ వరద కెనాల్‌లో సోమవారం బోదేపల్లి గ్రామానికి చెందిన కోట శ్రీనివాస్ (26) అనే యువకుడి మృతదేహం లభించింది. ఎస్సై వివరాల ప్రకారం శ్రీనివాస్ కనబడటం లేదని ఆదివారం తండ్రి ముత్తెన్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కాగా శ్రీనివాస్‌కు కొంతకాలంగా ఆరోగ్యం సరిగా లేదని దాంతో మనస్థాపానికి గురై వరద కెనాల్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మెస్ కాంట్రాక్ట్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ అధ్వర్యంలో రెండేళ్లకు మెస్ కాంట్రాక్ట్ కోసం ఆసక్తి గల వ్యక్తుల నుంచి అటెండర్‌లను అహ్వానిస్తున్నట్లు ఎస్‌బిఐ అర్ఎస్ఈటిఐ డైరెక్టర్ సుంకం శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23 తేదీన మధ్యాహ్నం 2 గంటల వరకు స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఎస్‌బిఐ అర్ఎస్ఈటిఐ డిచ్‌పల్లి మండల కేంద్రంలోని ఘన్పూర్‌లో టెండర్లు వేయవచ్చని, 24వ తేదీ ఉదయం 10 గంటలకు టెండర్ తీయడం జరుగుతుందని అయన వివరించారు. మిగిలిన వివరాలకు స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఎస్బిఐ అర్ఎస్ఈటిఐ డైరెక్టర్‌ను సంప్రదించాలని కోరారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. మండలంలో అయ్యపల్లి, శెట్టిపల్లి, అయ్యపల్లి తండా, పరమళ్ళ, పరమళ్ల తండాలో ప్రచారం నిర్వహించారు.

ఓటు వజ్రాయుధం

- **కలెక్టర్ చేతుల మీదుగా కరపత్రాల ఆవిష్కరణ**

నవతెలంగాణ-ఆర్మూర్

రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పట్వారి గోపికృష్ణ అధ్యక్షతన 'ఓటు ఒక వజ్రాయుధం' కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ చేతుల మీదుగా సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ నవంబర్ 30న ఓటు హక్కును వినియోగించుకొవాలని కోరారు. ఓటుపైన అవగాహన కలిపిస్తున్న రోటరీ క్లబ్‌ఆఫ్ ఆర్మూర్ సేవలు అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి పట్వారీ తులసి, కాంతి గంగారెడ్డి, ప్రవీణ్ పవార్, శశిధర్, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హన్మంతు

అందోళన వద్దు అభివృద్ధి చేస్తాం

- **మాజీ ఐడిసిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయరెడ్డి**

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్‌లో గత పదేళ్లుగా ఎలాంటి అబివృద్ధి జరుగలేదని, వచ్చే నేలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామ, ముస్లిం కమ్యూనిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులను మంజూరు చేసి పనులను పూర్తి చేస్తామని మాజీ ఐడిసిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయరెడ్డి అన్నారు. ఇందల్‌వాయి మండల కేంద్రంలోని మాదిన మస్‌జిద్‌లో ముస్లింలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాయరెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ కల్పించి వారిని అదుకోవడానికి కృషి చేశారని తెలిపారు. ఈసారి ముస్లిం సోదరులు కలిసికట్టుగా పనిచేసి నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి నుంచి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కోరట్‌పల్లి అనంద్, డిసిసి డెలిగేట్ సుధాకర్, ముస్లిం కమిటీ సభ్యులు హబిబ్, ఖాజామియా, అహ్మద్, మండలాధ్యక్షులు మోత్కురి నవీన్‌గౌడ్, కర్స మోహన్, తాజుద్దీన్, ఆశిష్, షేక్‌సలీం, మోహ్సిన్ మోతిలాల్, నారాయణతో పాటు ఆయా గ్రామాలకు చెందిన ముస్లిం కమిటీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మునిపల్లి సాయరెడ్డి

మతోన్మాద ఫాసిస్ట్.. బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం

- **సిపిఐఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి డి.రాజేశ్వర్**

నవతెలంగాణ-రెంజల్

దేశంలో మత రాజకీయాలను చేస్తూ దేశ విచ్చిన్నంచేస్తూ ఫాసిస్టు విధానాన్ని అమలు చేస్తూ బిజెపితో జంటగా నడుస్తున్న బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలను ఓడించాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి డి.రాజేశ్వర్ స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని బోర్గం గ్రామంలో ఎన్నికల అవగాహనా సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న ఎన్నికలు మతోన్మాద ఫాసిజం ఒకవైపు, ప్రజాస్వామ్య ప్రగతిశీల శక్తుల మధ్య జరుగుతున్నాయని ప్రజలు ఈ విషయంపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. నేడు తెలంగాణలో జరుగుతున్న రహస్య ఒప్పందాలను పక్కనపెట్టి ప్రజాస్వామిక పార్టీలను గెలిపించుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథానాయకులు గుమ్ముల గంగాధర్, పార్వతి రాజేశ్వర్, పుట్టి నడిపి నాగన్న, ఎస్కే నసీర్, వడ్డెన్న, పెద్దులు పోశెట్టి, తోపాటు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కార్యదర్శి రాజేశ్వర్

హాకీ క్రీడాకారుల ఎంపికలు

నవతెలంగాణ-ఆర్మూర్



పట్టణంలోని మినీ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగీతరావు ఆధ్వర్యంలో 67వ ఎస్‌జిఎఫ్ జిల్లా అండర్ 14 హాకీ బాలుర, బాలికల క్రీడాకారులు ఎంపికలు సోమవారం నిర్వహించారు. ఈ ఎంపికలకు జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో నిర్వహించే కామారెడ్డి నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల సెలక్షన్స్‌లో పాల్గొననున్నారు. ఈ ఎంపిక కార్యక్రమానికి జిల్లా ఎస్‌జిఎఫ్ దర్శి సంగీతరావు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకోవడం జరిగింది. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా ప్రతి సంవత్సరము రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలవడం జరుగుతుంది. ఈ సంవత్సరం కూడా మన జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లాకు పేరు తీసుకురావాలని తెలపడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా పేట సంఘం కార్యదర్శి మల్లేష్ గౌడ్ జిల్లా హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి సద మస్తుల రమణ, కోశాధికారి సురేందర్, హాకీ సంఘ సభ్యులు చిన్నయ్య, నాగేష్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోలో తరలిస్తున్న అక్రమ మద్యం పట్టివేత

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూర్ మండలంలోని కల్లెడ గ్రామంలో ఆదివారం రాత్రి మాక్లూర్ నుంచి ఆలూరు వైపు ఆటోలో తరలిస్తున్న అక్రమ మద్యం బాటిల్లను మాక్లూర్ పోలీసులు పట్టుకున్నారు. సుమారుగా 50 నుంచి 60వేల విలువ ఉంటుందని, ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.



మద్యం పట్టుకున్న పోలీసులు

కాంగ్రెస్‌లో పలువురి చేరికలు



కాంగ్రెస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పలువురు చేరారు. ఇందల్‌వాయి మండలంలోని గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అరపల్లి దశరథ్ ఆధ్వర్యంలో 150 మందికి పైగా బీఆర్ఎస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి భూపతిరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో జోగు సతీష్, గంగాధర్‌గౌడ్, తాడెపు గంగాధర్‌తో పాటు మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్‌గౌడ్, కంచెట్టి గంగాధర్, డిసిసి డెలిగేట్ సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్‌రెడ్డి, ఎన్‌డీసిసిబి డైరెక్టర్ కోరట్‌పల్లి అనంద్, మోతిలాల్, గట్టు కడారి, ముడిగామా శీను, నారాయణ, శ్రీనివాస్, అంబర్‌సింగ్, సాయందర్, తోట రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మార్పు కోరుతున్నారు



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని లింగంపేట్ జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి అన్నారు. ప్రజలు మార్పు కోరుతున్నారని తెలిపారు. మదన్ మోహన్ రావుకు మద్దతుగా లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్, కన్నాపూర్, కోమట్పల్లి, పోతేపల్లి గిరిజన తండాల్లో సోమవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఇచ్చినటువంటి మేనిఫెస్టోను కచ్చితంగా అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ మండలం జెడ్పిటిసి శ్రీలత సంతోష్ రెడ్డి, సర్పంచ్‌లు సతీష్, రామ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సునీత ప్రకాష్ నాయక్, ఎంపీటీసీ కళ్యాణి దత్తు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ తీరు నిశితంగా పరిశీలించాలి

- మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- సూచనలు చేసిన జనరల్ అబ్జర్వర్లు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎన్నికలలో పోలింగ్ అతి కీలకమైనందున ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. జిల్లా పరిధిలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్ సరళిని సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శిక్షణ తరగతులు నిర్వహించారు. సాధారణ పరిశీలకులు గౌతమ్ సింగ్, సుబ్రా చక్రవతి, లలిత్ నారాయణ్ సింగ్ సందు శిక్షణ కార్యక్రమానికి విచ్చేసి మైక్రో అబ్జర్వర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆరు సెగ్మెంట్ల పరిధిలో 500 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించామని, మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయ్యిందని అన్నారు. ర్యాండమైజేషన్ జాబితాను అనుసరిస్తూ మైక్రో అబ్జర్వర్లకు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించనున్నట్లు తెలిపారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగలుగుతారని అన్నారు. ముఖ్యంగా పోలింగ్‌కు ముందు రోజు ఉదయం 7.00 గంటల సమయానికే డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే



మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు

సామాగ్రి సక్రమంగా అందినదా లేదా అన్నది పరిశీలించాలని, అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా మాక్ పోలింగ్ నిర్వహించారా లేదా అన్నది పరిశీలించాలని, ఏజెంట్ల సమక్షంలో ఉదయం 5.30 గంటలకే మాక్ పోల్ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. ఒకవేళ ఏజెంట్లు ఎవరూ హాజరు కాని పక్షంలో 15 నిమిషాలు వేచి చూసిన మీదట మైక్రో అబ్జర్వర్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. మాక్ పోల్, తదనంతరం చేపట్టే పోలింగ్ ప్రక్రియలు నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతున్నాయా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలూ ఉన్నాయా లేవా అన్నది గమనించాలని, సీక్రెట్ పోలింగ్ కంపార్ట్మెంట్ సరిగానే ఏర్పాటు చేశారా అన్నది పరిశీలించాలన్నారు. ఎక్కడైనా సాంకేతిక లోపాల వల్ల ఈ.వి.ఎంలు పనిచేయకపోతే, వాటి స్థానంలో వేరే ఈ.వి.ఎంలను ఎలా అమలుపరుస్తున్నారు అన్నది పరిశీలన చేయాలన్నారు. అయితే ఈ.వి.ఎంలు పనిచేయని సందర్భాల్లో తక్షణమే వాటిని మార్చుకూడదని, ఈ.సి.ఐ.ఎల్ ఇంజినీర్లు పరిశీలించిన మీదటే వేరే ఈ.వి.ఎంలను వినియోగించాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిస్తున్న విధులను గమనించాలని, టెండర్, ఛాలెంజ్ ఓటింగ్ లు జరిగితే వాటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే పోలింగ్ ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించడం వరకే మైక్రో అబ్జర్వర్ల బాధ్యత అని, ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో స్వయంగా పాల్గొనకూడదని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ప్రారంభం నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ల దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రతి పార్టీ తరఫున ఇద్దరు ఏజెంట్లను నియమించుకుండగా, పోలింగ్ కేంద్రాల్లో ఒక్కరిని మాత్రమే అనుమతించాలని అన్నారు. ఉదయం 7.00 గంటలకు పోలింగ్ ప్రారంభమై, సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఐదు గంటల లోపు పోలింగ్ కేంద్రంలోనికి వచ్చిన ఓటర్లు ఇంకను మిగిలి ఉంటే, వారిని వరుసక్రమంలో నిలబెట్టి చివరి నుండి ముందు వరుసలో ఉన్న ఓటరు వరకు క్రమ సంఖ్య చీటీలు అందించి పోలింగ్ జరిపించాల్సి ఉంటుందన్నారు. ఈ అంశాలన్నింటినీ మైక్రో అబ్జర్వర్లు తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. సమస్యాత్మక కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పోలింగ్ కేంద్రం బయట, పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లను అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు ప్రభావితం చేయకుండా నిఘా ఉంచాలని, ఎన్నికల సంఘం గుర్తింపు కార్డులు కలిగిన వారు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న వారు మినహా, ఇతరులెవరిని పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు అనుమతి లేదన్నారు. కాగా, పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని సూక్ష్మ పరిశీలకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఈ మేరకు రెండవ విడత శిక్షణ కేంద్రాల వద్ద, అలాగే రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతుల్లో సూచించిన అంశాలను మైక్రో అబ్జర్వర్లు ఈ మేరకు ఆకళింపు చేసుకున్నారు అనేది తెలుసుకునేందుకు వీలుగా జనరల్ అబ్జర్వర్లు వారికి పలు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టారు. శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రావు, మాస్టర్ ట్రైనర్లు, మైక్రో అబ్జర్వర్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

విజ్ఞానంతో జీవితంలో వెలుగు


పలువురికి సన్మానం

నవతెలంగాణ-లింగంపేట్

విద్యార్థుల్లో వెలుగులు నింపేది విజ్ఞానం మాత్రమే అని బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ మేనేజర్ సరోజా అన్నారు. సోమవారం లింగంపేట మండలంలోని పోతాయిపల్లి పాఠశాలలో బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ స్థాపకులు చాంద్ పాషా, మేనేజింగ్ ట్రస్ట్ సరోజిని సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి బాగా కష్టపడి పట్టుదలతో చదువుకొని పైకి రావాలని కోరారు. ప్రతి విద్యార్థి జీవితాన్ని మార్చేది కేవలం చదువు మాత్రమే అని తెలిపారు. ఏ ఒక్క విద్యార్థి కూడా ఆర్థికంగా లేకపోవడం వలన చదువు మానివేయకుండా వారి చదువులు పూర్తి చేయడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీనారాయణ, సంద బాలయ్య లు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా పాఠశాలలో చదువుకున్న సుమారు 310 మందికి వివిధ రకాలుగా చదువు కోసం ఆర్థిక సహాయం అందిస్తూ వారు ఉన్నత చదువులు చదవడానికి ఎంతో సహాయ సహకారాలు అందజేస్తున్న బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ చైర్మన్ ట్రస్ట్ సరోజినీ సేవలను కొనియాడారు. వారిచ్చిన స్ఫూర్తితో ప్రతి విద్యార్థి కష్టపడి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజల్ రెడ్డి ప్రాజెక్టు డైరెక్టర్ అజ్మత్, గ్రామ పెద్దలు తోట పోచయ్య అల్లూరి ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, సలీం జావేద్ సత్యం, సంతోష్ రెడ్డి, పూర్వ ఉపాధ్యాయులు శామ్యూల్, హేమంత్ కుమార్, కృష్ణకర్, పెయింటర్ అశోక్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

- రెవెన్యూ, పోలీసు శాఖకు సఖ్యత లేక ఒక ట్రాక్టర్ గాయబ్


పట్టుకున్న ట్రాక్టర్లు

నవతెలంగాణ-బిచ్కుంద

మంజీరా పరివాహక ప్రాంతం ఖత్గాం, షెట్లూర్ నుండి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను బిచ్కుంద తహసిల్దార్ లక్ష్మణ్ గోపన్ పల్లి చౌరస్తాలో గల అయ్యప్ప ఆలయం వద్ద మాటు వేసి సోమవారం పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలిస్తుండగా అందులోని ఒక ట్రాక్టర్ పోలీస్ స్టేషన్ చేరుకోకముందే దారి మళ్లించి ఇసుక రోడ్డుపైనే పారపోసి డ్రైవర్ ట్రాక్టర్‌తో ఉడాయించినట్లు తహసిల్దార్ తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్లు గతంలో అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తూ దొరకడంతో తహసీల్ కార్యాలయంలో అప్పటి ఇంచార్జ్ తహసిల్దార్ భరత్ ఆధ్వర్యంలో బైండోవర్ చేశారు. రెండవ సారి ఇసుక రవాణా చేస్తూ దొరికితే లక్ష రూపాయలు జరిమానా లేదా కేసు నమోదు చేయాల్సి ఉంటుంది. పట్టుకున్న ట్రాక్టర్లకు మైన్స్ అధికారులకు సమాచారం అందించి వారికి అప్పజెప్పనున్నట్లు తహసిల్దార్ లక్ష్మణ్ తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్లకు నంబర్లు రాసి లేకపోవడం గమనార్హం.

తహసిల్దార్ ఆదేశాలు బేఖాతర్..

తహసిల్దార్ లక్ష్మణ్ పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లను భద్రత నిమత్తం పోలీస్ స్టేషన్ కు తరలించగా పోలీసులు పోలీస్ స్టేషన్లో ట్రాక్టర్లను పెట్టుకోవడానికి నిరాకరించి తిరిగి తహసిల్ కార్యాలయానికి పంపించారు. గతంలో పోలీసులు పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లను తహసిల్దార్‌కు బైండోవర్ చేయకుండానే పోలీసులు వదిలి వేసినట్లు సమాచారం. ఇసుక ట్రాక్టర్ల విషయంలో రెవెన్యూ అధికారులకు పోలీసులకు సఖ్యత లేకపోవడంతో రాత్రి పగలు అనే తేడా లేకుండా అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా యదేచ్ఛగా కొనసాగుతున్నది. పోలీసులు ట్రాక్టర్లను తిరిగి తహసిల్ కార్యాలయానికి పంపించడంతో తమ వద్ద సరిపోవు సిబ్బంది లేకపోవడం పట్టుకున్న ట్రాక్టర్ల భద్రత కల్పించడం కష్టంగా మారిందని తహసిల్దార్ పేర్కొంటున్నారు.

బీఎల్ఎఫ్ అభ్యర్థికి అవకాశం ఇవ్వండి


ప్రచారం చేస్తున్న బీఎల్ఎఫ్ నాయకులు

నవతెలంగాణ-దోమకొండ

కామారెడ్డి ప్రజలు ఒకసారి తనకు అవకాశం ఇవ్వాలని బీఎల్ఎఫ్ అభ్యర్థి సిరిగా సిద్దిరాములు కోరారు. మండలంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. అధికార పార్టీలు కార్మికుల, ప్రజల సమస్యలు, కష్టాలు పట్టించుకోలేదన్నారు. కార్మికులకు తోడుగా ఉన్న తనకు అవకాశం ఇస్తే అసెంబ్లీలో కార్మికుల సమస్యలపై తన గళం వినిపిస్తా అని అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఎల్ ఎఫ్ పార్టీ నాయకులు నాంపల్లి, రాజాశేఖర్, సిద్దమ్మ నగరపు లావణ్య, మదవి, లక్ష్మి, చంద్రవ్వ, మనవ్వ, రజిని, మణెవ్వ, లావణ్య, తదితరులు ఉన్నారు.

మద్యం పట్టివేత

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలంలోని పెద్ద చెరువు కట్ట వద్ద నలుగురు వ్యక్తులు అక్రమంగా తరలిస్తున్న 150 క్వార్టర్ల మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ గణేష్ తెలిపారు. అదేవిధంగా 2 బైక్ లను సీజ్ చేసినట్లు తెలిపారు. నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మరోసారి ఆశీర్వదిస్తే..

మారుమూలానికి మరింత అభివృద్ధి

- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

నవతెలంగాణ-పిట్లం

తనకు మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే.. మారుమూల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పనులు చేపడతానని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే అన్నారు. కారుగుర్తుకు ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు. సోమవారం మండలంలోని సిద్దాపూర్, చిల్లర్గి, బ్రాహ్మణపల్లి, కిష్టాపూర్, పోతిరెడ్డిపల్లి, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన హయములో ఎంతో అభివృద్ధి అభి చేశానన్నారు. తన హయములో రైతులందరికీ రైతుబంధు పథకం వర్తింప చేయడమే కాకుండా, అకాల మరణంతో మరణించిన రైతులందరికీ ఐదు లక్షల రూపాయల రైతు బీమా వర్తింప చేయడం జరిగిందన్నారు. రైతుల అభ్యున్నతికిగాను 550 కోట్ల రూపాయలతో నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభించామని, త్వరలో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రెండు పంటలకు నీరందించనున్నట్లు తెలిపారు. వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, బీడీ, చేనేత, గీత కార్మికులకు 2016 రూపాయలను, వికలాంగులకు 4016 రూపాయలను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని


మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలను అందజేశామని ఆయన తెలిపారు. ఎన్నో బృహత్తర సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకుంటున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ యని కొనియాడారు అందుకుగాను కారు గుర్తు కు ఓటు వేసి తమ పార్టీని మూడోసారి అధికారంలోకి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు వాసవి రమేష్, సీనియర్ నాయకులు అన్నారం వెంకట్రావు రెడ్డి, నాయకులు విజయ్, లచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, సర్పాగౌడ్, జగదీష్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఆయా గ్రామాల పాఠశాలలో సోమవారం బాలల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు తప్పకుండా విద్యను అభ్యసించాలని, విద్యార్థులు తమ హక్కులను వినియోగించుకోవాలని సూచించారు. హక్కులపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్, సిఆర్పి మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపిస్తున్న ఉపాధ్యాయులు

108లో ప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం



బిడ్డకు జన్మనిచ్చిన కళ్యాణి

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలం లోని సోమారం తండాకు చెందిన దారావత్ కళ్యాణికి పురిటి నొప్పులు రావడంతో 108లో ఆస్పత్రికి తరలించా రు. ఈ క్రమంలో నొప్పులు ఎక్కువ 108 సిబ్బంది కమలాకర్, నరేష్ ధరవత్ అంబులెన్స్‌లోనే ప్రసవం చేశారు. రెండో కాన్పులో మగబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లీబిడ్డలను గాంధారి ఆస్పత్రికి తరలించగా.. ఇద్దరూ క్షేమంగా ఉన్నట్టు ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబీకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

అభ్యర్థుల ఖర్చులపై అకౌంటింగ్ పక్కాగా నిర్వహించాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకులు పర శివమూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల వ్యయ పరిశీకులు పర శివమూర్తి

నవతెలంగాణ-కామారెడ్డి

ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులపై మరింత నిశితంగా పరిశీలిస్తూ అకౌంటింగ్ పక్కాగా నిర్వహించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు పర శివమూర్తి జిల్లా యంత్రాంగానికి సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ తో కలిసి ఎం.సి.ఎం.సి., సోషల్ మీడియా, వ్యయ నోడల్ అధికారులతో మాట్లాడుతూ అభ్యర్థులు ప్రచారాలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు పొందాలని, ప్రతి ఖర్చును లెక్కించాలన్నారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ప్రకటనలకు ముందస్తు అనుమతి పొందారా లేదా పరిశీలించాలని అన్నారు. ప్రధానంగా సామాజిక మాధ్యమాలలో వచ్చే ప్రకటనలను 24 గంటలు నిశితంగా పరిశీలిస్తూ అనుమతులు లేనట్లయితే నోటీసులు ఇచ్చి ఖర్చు బుక్ చేయాలన్నారు. వ్యయ నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను పాటిస్తూ పక్కాగా సాక్ష్యాధారాలతో ఖర్చును షాడో రిజిస్టర్ లో నమోదు చేయాలని, అట్టి వివరాలు అభ్యర్థి ఖర్చు రిజిస్టర్ తో రీ-క్యాన్సిల్ చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎం.సి.ఎం.సి కమిటీ సభ్యులు ఇంద్రసేనా రెడ్డి, సతీష్ యాదవ్, శాంతి కుమార్, ప్రవీణ్, నోడల్ అధికారి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ మహాశయ..
ఒక్కరోజుకు కదలిరా

- ఓటర్ల తుది జాబితా విడుదల

నవతెలంగాణ-బాల్కొండ

శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రమంతా వాడి వేడిగా ఎన్నికల వాతావరణం కొనసాగుతుంది. అభ్యర్థులందరూ తమ పార్టీ మేనిఫెస్టోలతో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇదిలా ఉండగా ఎన్నిక రోజు ఎంతమంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారన్నది ముఖ్యమైన అంశం.. ఆ ఒక్క రోజు తమ ఓటు విలువ ఏంటో అర్థం కాని ఓటర్లు ఎందరో ఉన్నారని వారికి కనీస అవగాహన కూడా అధికారులు కల్పించడంలో విఫలమవుతున్నారనేది వాస్తవం. ఒక్క ఓటుతో సీఎం అభ్యర్థులు సైతం ఓడిపోయి రాష్ట్ర ప్రభుత్వాలు తారుమారైన ఘటనలు కూడా మన దేశంలో ఉన్నాయి. ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోకపోవడంతో తన గ్రామం మొదలుకొని రాష్ట్రంలో జరిగే అభివృద్ధిపై చాలా ప్రభావం ఉంటుంది. చదువు రీత్యా, వ్యాపార రీత్యా వేరే ప్రదేశాలలో ఉన్నటువంటి ఓటరు ఎన్నిక రోజు వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకోవడం వల్ల ఒక మంచి నాయకుడిని ఎన్నుకొని తన ప్రాంత అభివృద్ధికి కారణం కాగలరు. తన ప్రాంతంలో విద్యాసంస్థలు, ఐటీ సంస్థలు లేక పట్టణ ప్రాంతాలకు వలస వెళ్తున్న తమ భవిష్యత్తు తరాలకు ఒక మంచి



నాయకుడిని ఎన్నుకోవడంతో వాటిని తమ ప్రాంతంలో స్థాపించుకోవడానికి వీలుంటుంది. నా ఒక్క ఓటే కదా అని నిర్లక్ష్యం చేస్తూ ఒకటి నుండి మొదలుకొని లక్షల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. పోలింగ్ బూత్ దగ్గరలో ఉన్నా కానీ తమ ఓటు హక్కును వినియోగించడంలో విఫలమవుతున్నారు. ఇకనైనా తోటి ఓటర్లు వారికి అవగాహన కలిగించి వారి ఓటు విలువను వారికి తెలియజేసి ఓటు వినియోగించుకోనేల చెయ్యాలి.

ఒక్క ఓటుతో రాష్ట్రంలో ప్రభుత్వాలు తారుమారయ్యే అవకాశాలు కూడా ఉన్నాయని,ప్రతి ఒక్క ఓటు విలువైనదేనని, ఓటు భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు. ఓటును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలనీ రాజ్యాంగ నిపుణులు చెప్తున్నారు.

జుక్కల్ ఓటర్ల జాబితా విడుదల

- జుక్కల్‌లో 1,99,962 ఓటర్లు
- మహిళలు 1,01,317, పురుషులు 98,635

నవతెలంగాణ-మద్నూర్

ఓటర్ల తుది జాబితాను ఎన్నికల అధికారులు విడుదల చేశారు. ఈ నెల 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఓటరు కార్డులు జారీ అయ్యాయి. కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 1,99,962 కాగా పోలింగ్ బూతుల సంఖ్య 255 ఉన్నట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మను చౌదరి ఐఏఎస్ అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎండి ముజీబ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో మహిళలు 1,01,317, పురుషులు 98,635 ఉన్నట్టు పేర్కొన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో ఎన్నికల నిబంధనల ప్రకారం ఏడు మండలాల్లో ప్రతి మండలంలో ఓటర్ల సంఖ్య అలాగే పురుషులంతా మహిళలు ఎంత పోలింగ్ బూతుల సంఖ్య వివరాలు మండలాల వారీగా తెలియజేశారు.

ఓటు హక్కు వజ్రాయుధం

- కమ్యూనికేషన్ అధికారి ధర్మ నాయక్

నవతెలంగాణ-నసురుల్లాబాద్

భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కు ఒక వజ్రాయుధమని ఆర్డీవో మహేందర్జీ పేర్కొన్నారు. సోమవారం బాన్సువాడ డివిజన్ పరిధిలోని దుర్కి ఎస్ఆర్ఎన్ కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్డీవో బుజంగ్ రావు, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి ధర్మ నాయక్ హాజరయ్యారు. యువతి, యువకులకు, ఉద్యోగులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ధర్మ నాయక్ మాట్లాడుతూ యువతి,



మాట్లాడుతున్న కమ్యూనికేషన్ అధికారి ధర్మ నాయక్

యువకులకు ఓటు హక్కు దేశ సంక్షేమానికి అభివృద్ధికి పునాది లాంటిదని, దానిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వ విధానంలో ప్రజల చేతిలో వజ్రాయుధం ఓటు హక్కు అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకో వాలన్నారు. అన్ని గ్రామాల్లో యువతి యువకులు ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యత- వినియోగించుకునే విధానాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ శ్రీమతి శైలీ బెల్లాల్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గంగాధర్, నోడల్ ఆఫీసర్ జనార్దన్, మున్సిపల్ అధికారి మల్లికార్జున్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ పి శ్రీనివాస్, కృష్ణ, జి సుధాకర్ రెడ్డి, మనోహర్, ఇతర జిల్లా శాఖ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో తటస్థం



- ప్రధాన పార్టీల అభ్యర్థులపై తీవ్ర వ్యతిరేకత
- మార్పును కోరుతున్న నియోజకవర్గ ప్రజలు

నవతెలంగాణ-కామారెడ్డి

బీఆర్ఎస్ నుంచి కేసీఆర్, కాంగ్రెస్ నుంచి రేవంత్‌రెడ్డి బరిలో నిలవడంతో రాష్ట్రంలో అందరి చూపు కామారెడ్డి నియోజకవర్గంపై ఉంది. కానీ ఇక్కడి ప్రజలు మాత్రం ప్రధాన పార్టీల అభ్యర్థులపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. కేసీఆర్, రేవంత్‌రెడ్డితో పాటు బీజేపీ అభ్యర్థిపై పలువురు బహిరంగం గానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వచ్చిందే అవకాశంగా తమ ఓటుతో తమ నిరసనను వ్యక్తం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఆధిపత్య పోరుతో ఆ పార్టీ కార్యకర్తల్లో నైరాశ్యం నెలకొంటుంది. ఐటీ మంత్రి కేటీఆర్ వచ్చినప్పుడు మినహా మిగతా సమయంలో కామారెడ్డిలో గల ప్రధాన నాయకులు ఒకచోట కనిపించడం లేదన్నది అక్కడ బహిరంగ రహస్యమే. ఎవరికి వారే యమునాతీరుగా వ్యవహరిస్తుండటంతో కార్యకర్తలు సైతం తికమకకు గురవుతున్నారు. దీంతో కొందరు పార్టీ మారుతూ, మరి కొందరు పార్టీ మారే ఆలోచనలో ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ పరిస్థితి సైతం అదే విధంగా మారింది. ప్రచార చేసేందుకు స్టార్ క్యాంపెయినర్ లేకపోవడంతో రేవంత్‌రెడ్డి వచ్చినప్పుడే ప్రచారం కొనసాగుతుంది. షబ్బీర్ అలీ ముఖ్య అనుచరులంతా నిజామాబాద్‌కు మకాం మార్చడంతో కామారెడ్డిలో ప్రచారానికి వచ్చే వారు కొత్తగా ఉంటుండటంతో ప్రజల్లోకి చొచ్చుకుపోలేకపోతున్నారని ఆరోపణలు వ్యక్తమవు తున్నాయి. దీంతో పాటు స్థానిక నాయకులను పక్కన పెడుతూ హైదరాబాద్ నుంచి వచ్చిన నాయకులు పెత్తనం చెల్లాయించడంతో స్థానిక నాయకుల్లో మార్పు తీవ్రంగా కనిపిస్తుంది. దీంతో మొన్నటికి మొన్న మాచారెడ్డి మండల అధ్యక్షుడు బలమైన నాయకుడు తన వాని ద్వారా ఎంతో మందికి స్ఫూర్తినిస్తూ పార్టీని ముందుకు తీసుకు వెళ్తూ ఉన్న గణేష్ నాయక్ బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. మరికొంతమంది కాంగ్రెస్‌ను వీడి ఇతర పార్టీల్లో చేరే అవకాశం ఉంది. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకుల్లో మార్పు రాకపోతే అభ్యర్థి ఓటమి తప్పదు. కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఇప్పటికీ ఊపందుకోలేదు. ప్రచారానికి మిగిలింది ఇక వారం రోజులే ఉన్నా.. కాంగ్రెస్ పార్టీ తన ప్రచారాన్ని పూర్తిస్థాయిలో ప్రారంభించలేదు. రేవంత్ రెడ్డి వచ్చిన సమయంలోనే హడావిడి చేసి కాంగ్రెస్ నాయకులు తప్పుకుంటున్నారు.

బీజేపీ అభ్యర్థి వెంకటరమణారెడ్డికి అర్బన్ ప్రాంతంలో కొంత పట్టు ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రభావం అంతంతగానే చూపనున్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో మైనార్టీల ఓట్లు చాలా కీలకం. కానీ బీజేపీ మతతత్వ ఎజెండాతో వారి ఓట్లు వచ్చే అవకాశం లేదు.

దీంతో ఓటర్లు ఏ పార్టీకి మొగ్గు చూపుతారో తేల్చలేని పరిస్థితి నెలకొంది. దీనికి తోడు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనే కామారెడ్డి నియోజకవర్గంలో అత్యధికంగా 39 మంది బరిలో నిలిచారు. వీరిలో కార్మిక సంఘం నాయకుడు సిరిగాద సిద్దిరాములు బీఎల్ఎఫ్ నుంచి పోటీ చేస్తున్నారు. బీడీ కార్మికుల, అసంఘటిత రంగ కార్మికుల ఓట్లను కొల్లగొట్టే అవకాశం ఉంది. దీంతో ప్రధాన పార్టీల గెలుపోటములపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.